కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 40, పచ్చిమిర్చి 70, బెండ 50, కాకర 50, దొండ 35, దోస 35, ఆలు 25, చామ 50, కీర 35, బీర 40, వంకాయ 40, గోకర 50, బీన్స్ 80, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 80, క్యాబేజీ 25, క్యారెట్ 50, చిక్కుడు 80, ఉల్లి 30(కేజీ), ములక్కాయలు (2) 10, క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 70, వెల్లుల్లి 150.

విద్యుత్ సమస్యలు ఉంటే...

చందానగర్: వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటే కింద పేర్కొన్న నెంబర్లను సంప్రదించవచ్చు అని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

- శ్రీనివాస్‌రెడ్డి ఏఈ : 8712472702
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 872472711
- మోహన్‌రావు లైన్ ఇన్‌స్పెక్టర్ : 9948122155 (అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, గంగారం ఏరియా, శ్రీరాంనగర్, బీహెచ్‌ఈఎల్ మెయిన్‌రోడ్డు ఏరియా, వేంకుంట, ఓల్డ్ బొంబాయి ఎక్స్ రోడ్డు, శ్రీదేవి థియేటర్ ఏరియా రోడ్డు, భిక్షపతి ఎన్‌క్లేవ్, జవహర్ కాలనీ రోడ్డు నెంబర్ 4,5,6, కైలాష్‌నగర్, ఎస్‌వీఎస్ ఇన్‌ఫ్రాకాన్ లిమిటెడ్)
- జీవన్ లైన్ ఇన్‌స్పెక్టర్ : 9393877077 (భవానీపురం, అమీన్‌పూర్ రోడ్డు, వీకర్ సెక్షన్ కాలనీ, శంకర్‌నగర్, పద్మజ కాలనీ, గౌతమీనగర్)
- రమేష్ ఏఎల్‌ఎం : 9700905903 (పీజేఆర్ ఎన్‌క్లేవ్, కెఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్, జనప్రియ టౌన్‌షిప్స్)
- వెంకటేష్ ఏఎల్‌ఎం : 9989185419 (శాంతినగర్, దీప్తిశ్రీనగర్, ఉషోదయ అపార్ట్‌మెంట్స్, సీబీఆర్ ఎస్టేట్స్, శాంతినగర్, ఆదర్శనగర్)
- రమేష్ ఆర్టిజన్ : 9177772323 (సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, విద్యానగర్, సత్య ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ)
- కుమార్ ఆర్టిజన్ : 9553614407 (ఫ్రెండ్స్ కాలనీ, శిల్పా ఎన్‌క్లేవ్, వెస్ట్ మెట్రో అపార్ట్‌మెంట్స్)

హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో..

- చందానగర్ ఏఈ దీప్తి. : 87124 69634
- ఫ్యూజ్ ఆఫ్ కాల్ : 87124 69655
- లైన్ ఇన్‌స్పెక్టర్ 1 : 87124 69641 (మదీనాగూడ, వైశాలినగర్, వినాయక్‌నగర్, ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, ఏపీజీఓ కాలనీ, సీఎం తోట, మైత్రీనగర్ ఫేజ్ -1,2, శిల్పా గార్డెన్స్, రామకృష్ణనగర్, ఆర్టీసీ కాలనీ)
- లైన్ ఇన్‌స్పెక్టర్ 2 : 87124 69647 (న్యూ హఫీజ్‌పేట్, మార్తాండనగర్, ప్రేమ్‌నగర్, బి-బ్లాక్, హనీఫ్ కాలనీ, గోపాల్‌రెడ్డి నగర్, గణేష్ టెంపుల్)

వర్షాకాలం విపత్తులు సంభవిస్తే..

చందానగర్ సర్కిల్ 21లో ప్రత్యేక టీంలు
శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్ సహదేవ్‌రావు : 9154931424
చందానగర్ సర్కిల్ 21..
ఉపకమిషనర్ శశిరేఖ : 91210 02020
సూపరింటెండెంట్ ఇంజనీర్-శంకర్ : 89780 26758
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-ఇందిరా బాయ్ : 99630 25505
చందానగర్ డీఆర్‌ఎఫ్ టీమ్-48 : 87124 06829
వి.వెంకటేశ్వర్లు (మార్షల్) : 76068 33322
బి.చరణ్ (ఎస్‌ఎఫ్‌ఓ) : 87124 07181
ఏ.జయప్రకాష్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ : 99499 91088

రాజేంద్రనగర్‌లో భారీ వర్షం

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులు, జాతీయ రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 2 గంటల పాటు ట్రాఫిక్‌లో ప్రయాణికులు అవస్థలకు గురయ్యారు. వరదనీరు అండర్ రైల్వే బ్రిడ్జితో పాటు ప్రధాన రహదారిపై నిలిచిపోవడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆరాంఘర్, శివరాంపల్లి, నేషనల్ పోలీసు అకాడమీ, మైలార్‌దేవ్‌పల్లి, సాయిబాబానగర్ కాలనీ, నేతాజీనగర్, బుద్వేల్ అండర్‌పాస్, కాటేదాన్ మెయిన్ రోడ్డు, ఓల్డ్ కర్నూల్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు రోడ్డు, గగన్‌పహాడ్, ఉప్పర్‌పల్లి, శివరాంపల్లి ప్రధాన రహదారులపై వరదనీరు పెద్ద ఎత్తున నిలిచిపోయింది. ఆరాంఘర్ అండర్ పాస్‌లో వరదనీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దాదాపు 3 కిలో మీటర్ల మేర రోడ్లపై వాహనాలు నిలిచిపోయాయి. నేతాజీనగర్‌లో వరదనీరు ఇళ్లల్లోకి వరదనీరు చేరింది. రహదారిపై మోకాలి లోతు నీరు నిలిచిపోయింది.

ఆహ్వానం

పటాన్‌చెరు టౌన్: ఫలహారం బండి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించే ఫలహారం బండి ఊరేగింపునకు రావాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌కు సోమవారం నిర్వాహకులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంగళవారం సాయంత్రం పటాన్‌చెరు పాత మార్కెట్ నుండి ఏడు పోచమ్మల దేవస్థానం వరకు ఊరేగింపు ఉంటుందన్నారు.

ఏమి'ట్రీ' పార్కు ఇలా..

- కనిపించని పచ్చదనం
- ఆకతాయిలకు అడ్డా
- నిర్వహణ లేక.. నిరుపయోగంగా మారిన పార్కు


చెత్త చెదారం.. ఎడారిగా మారిన పార్కు


ప్రమాదకరంగా విద్యుత్ మీటర్


చందానగర్ శాంతినగర్‌లోని ట్రీ పార్కు


నిరుపయోగంగా టాయిలెట్స్


ధ్వంసమైన సిమెంట్ బెంచీలు

చందానగర్ : పేరుకు ట్రీ పార్కు.. కానీ పచ్చదనం మచ్చుకైనా కానరావడం లేదు. నిర్వహణ లేకపోవడంతో చెత్త చెదారంతో శాంతినగర్ పార్కు కళావిహీనంగా తయారైంది. నిరుపయోగంగా మారడంతో అసంఘటిత కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి. చందానగర్ పరిధి శాంతినగర్‌లోని జీహెచ్‌ఎంసీ ట్రీ పార్కులో వాకింగ్ ట్రాక్, టాయిలెట్లు, సిమెంట్ బెంచీలు విరిగిపోయాయి. పార్కులో ఉన్న విద్యుత్ మీటర్ ప్రమాదకరంగా మారింది. పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్థానికులు భయపడుతున్నారు..



శాంతినగర్‌లోని ట్రీ పార్కు ఆకతాయిలకు అడ్డాగా మారింది. రాత్రి సమయాలలో మద్యం తాగి సిమెంట్ బెంచీను ధ్వంసం చేశారు. టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. పార్కులోకి రావాలంటే స్థానికులు భయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

–సాయి, శాంతినగర్ వాసి

పట్టించుకునే వారు కరువు



జీహెచ్‌ఎంసీ ట్రీ పార్కును పట్టించుకునే వారు కరువయ్యారు. పార్కు ఎడారిలాగా మారింది. అసంఘటిత కార్యక్రమాలపై పోలీసులు నిఘా పెంచాలి. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించాలి.

– పవన్, శాంతినగర్ వాసి

మెదడు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- కేర్ ఆస్పత్రి న్యూరాలజిస్ట్ డా.కైలాస్ మిర్చే
- నేడు వరల్డ్ బ్రెయిన్ డే



గచ్చిబౌలి: మెదడు ఆరోగ్యంను నిర్లక్ష్యం చేస్తే జీవితానికే ముప్పు అని కేర్ ఆస్పత్రుల సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కైలాస్ మిర్చే హెచ్చరించారు. వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా మారుతున్న జీవనశైలిలో మెదడు ఆరోగ్యాన్ని మరవద్దని, లక్షణాలే హెచ్చరికలని వెంటనే స్పందించాలని ఆయన సూచించారు. శరీరాన్ని నియంత్రించే అత్యంత ముఖ్యమైన అవయవం మెదడు అని పేర్కొన్నారు. మెదడు ఆరోగ్యాన్ని నిలబెట్టే జీవనశైలిపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందన్నా రు. స్ట్రోక్, ఎపిలెప్సీ, డిమెన్షియా, మల్టిపుల్ స్క్లిరోసిస్, మెదడు క్యాన్సర్ వంటి వ్యాధులు ఇప్పుడు యువతను, వృద్ధులను ఒకేలా ప్రభావితం చేస్తున్నాయన్నారు. దీని వెనుక ప్రధానంగా పెరిగిన ఒత్తిడి, జీవనశైలి అవగాహన లోపమే కారణమన్నారు. స్ట్రెస్, మానసిక అలసట, డిజిటల్ ఓవర్‌లోడ్ వేధిస్తున్నాయన్నా రు. ఫోకస్ లోపం, చిరాకు, నిద్రలేమి, మరిచిపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారన్నారు. ఇవి చిన్న విషయాలు కాదని ఇవే హెచ్చరికలని గుర్తు చేశారు. ధ్యానం లేదా మైండ్‌ఫుల్‌నెస్ వంటి విధానాల ద్వారా ఒత్తిడిని నియంత్రించడం, స్క్రీన్ టైమ్‌కు గడువు విధించడం, డిజిటల్ విరామం తీసుకోవడం మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. మెదడుకు మంచి ఆహారం వాల్‌నట్స్, ఫ్యాటీ ఫిష్, బెర్రీస్, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు అవసరమని చెప్పారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య శిబిరంలో పాల్గొన్న స్థానికులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాలులో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ నేటి జీవన శైలిలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ శిబిరంలో ఈసీజీ, 2డి ఎకో, ఎక్స్‌రే, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోడులు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 400 మందికి పైగా కాలనీవాసులు చికిత్స చేయించుకున్నారు. కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రహరీ..బారికేడ్లు

- మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌లలో అంతర్గత దారుల నుంచి వెళ్లకుండా చెక్
- ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు


వివేకానందనగర్ నుంచి మాదాపూర్, కొండాపూర్‌కు వెళ్లే దారిలో వేసిన బారికేడ్లు

మోతీనగర్: వాహన చోదకులు ప్రధాన రహదారి మీదుగా వెళ్లడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. మరికొందరు సమయం లేకపోవడంతో దూర భారం కావడంతో మార్గమధ్యం దారిని ఎంచుకుంటారు. మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌లలోని పలు ప్రాంతాల్లో మార్గమధ్యం దారులను భారికేడ్‌లు, ప్రహరీలతో మూసివేశారు.

- అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ నుంచి అయ్యప్ప సొసైటీకి వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డంగా ప్రహరీ నిర్మించారు. దీంతో పర్వత్‌నగర్ మీదుగా వెళ్లాలంటే ఆ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ గంటల తరబడి ఉండే పరిస్థితి నెలకొంది. హైటెక్ సిటీ మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాత్రి, పగలు తేడా లేకుండా రాకపోకలు కొనసాగిస్తుంటారు. హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న గాయత్రీనగర్ ప్రాంతంలో చాలామంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు నివసిస్తుంటారు. కార్యాలయాలకు, పాఠశాల, కళాశాలలు, ప్రైవేట్ కార్యాలయాలకు వెళ్లడానికి దూరం తగ్గుతుంది. అంతేకాకుండా సమయం ఆదా అవుతుందని భావిస్తుంటారు.
- శ్రీ వివేకానందనగర్ నుంచి మాదాపూర్ 100 ఫీట్‌ల రోడ్డు మీదుగా కొండాపూర్ వైపు వెళ్లే మార్గమధ్యన దారిలో వాహనాల రద్దీని సాకుగా చూపిస్తూ వాహనాలు వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు.
- మూసాపేట డివిజన్‌లోని పాండురంగనగర్ బస్టాప్ నుంచి అంతర్గత రహదారి మీదుగా సమీప కాలనీలైన అవంతీనగర్ తోట, ఈస్ట్ కాలనీ, కబీర్‌నగర్, బబ్బుగూడకు వెళ్లే మార్గమధ్యంలో దారికి అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్, పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ప్రధాన రహదారి గుండా వెళ్లాలంటే గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఉంటుంది. దీంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే మార్గమధ్యం దారులను పునరుద్ధరించాలని ఆయా బస్తీ, కాలనీవాసులు వాపోతున్నారు.


గాయత్రీ నగర్ నుంచి అయ్యప్ప సొసైటీకి వెళ్లే దారిలో నిర్మించిన ప్రహరీ

మురుగు సమస్య పరిష్కరించండి


శాంతినగర్ కాలనీలో ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

మియాపూర్ : రోడ్డుపై మురుగు ప్రవాహంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రధాన రహదారిపై మ్యాన్‌హోళ్ల నుండి మురుగునీరు పారుతోంది. మురుగు ప్రవాహం..దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రోడ్డు నిర్మాణం నిమిత్తం తవ్వి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా కాలనీలో రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.


ఫలహారం బండి వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

శేరిలింగంపల్లి: ఆషాఢమాస బోనాల వేడుకల్లో భాగంగా శేరిలింగంపల్లి తారానగర్‌లో ఫలహారం బండి ఊరేగింపును సోమవారం వైభవంగా నిర్వహించారు. తారానగర్ తుల్జాభవానీ ఆలయం, పోచమ్మ ఆలయాల నుంచి యువత కేరింతలు, కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ ఫలహారం బండ్ల ఊరేగింపు సాగింది. తుల్జాభవానీ అమ్మవారి ఆలయం నుంచి ఫలహారం బండి వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తారానగర్ పోచమ్మ ఆలయం, తుల్జాభవాని ఆలయాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్‌యాదవ్, బీజేపీ నాయకులు కె.ఎల్లేష్‌లు పాల్గొన్నారు.ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.






తారానగర్లో.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్‌యాదవ్, ఎల్లేష్


తారానగర్‌లో.. కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు

నాలా పక్కన చెత్త..


విశ్వేశ్వరయ్య కాలనీలోని నాలా పక్కన వ్యర్థాలు

మియాపూర్: ప్రధాన రోడ్ల పక్కన.. కాలనీ ఖాళీ ప్రదేశాల్లో, నాలాల సమీపంలో చెత్త పేరుకుపోతోంది.చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య కాలనీలో నాలా పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. నాలాలు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయరాదని అధికారులు సూచిస్తున్నా కుప్పలుకుప్పలుగా వేస్తున్నారు. ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో గుట్టలుగుట్టలుగా పేరుకుపోతుంది. దీంతో కాలనీలో అపరిశుభ్రత నెలకొంటుంది. వర్షాలుపడి చెత్త కుళ్లిపోయి దుర్వాసన వెలువడుతుందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గుంతలు 626.. పూడ్చింది 399..

- 'హిల్స్'లో నడ్డివిరుస్తున్న రహదారులు
- అడుగడుగునా తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

బంజారాహిల్స్: వానాకాలం సమీపించకముందే రోడ్లపై ఏర్పడిన గుంతలను తారుతో పూడ్చి మరమ్మతులు చేయాల్సి ఉండగా జీహెచ్‌ఎంసీ ఇంజనీర్ల నిర్వాకంతో ఎక్కడికక్కడ రోడ్లపై గోతులు తేలి వాహనదారులతో పాటు పాదచారులు నరకయాతన పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్‌లు ప్రయాణిస్తున్న ప్రధాన రోడ్లపై కూడా గుంతలు నడ్డివిరుస్తున్నాయి.

- ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో నెల క్రితమే ఎక్కడెక్కడ రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయో వాటి వివరాలను ఆయా సర్కిళ్ల ఇంజనీర్లకు అందజేశారు. అయితే రోజూ వర్షాలు పడుతున్నాయంటూ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు గుంతలను పూడ్చడానికి వెనుకంజ వేస్తున్నారు.
- జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్-17 పరిధి కిందికి వచ్చే సోమాజిగూడ, ఖైరతాబాద్, అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ల పరిధిలో 222 గుంతలను గుర్తించారు. ఇందులో సోమవారం నాటికి 146 గుంతలు మాత్రమే పూడ్చి మరమ్మతులు చేపట్టారు. మిగతావి వదిలేశారు. దీంతో రోడ్లపై గుంతలు వాహనదారులకు నరకాన్ని చూపిస్తుండగా పాదచారులకు వరదనీటితో ప్రమాదకరంగా మారాయి.
- జూబ్లీహిల్స్ సర్కిల్-18 పరిధి కిందికి వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, షేక్‌పేట డివిజన్ల పరిధిలో 171 గుంతలను గుర్తించారు. ఇందులో సోమవారం నాటికి 106 గుంతలను మాత్రమే పూడ్చారు.
- సర్కిల్-18 ఇంజనీరింగ్ విభాగం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసిత ప్రాంతం కాగా ఇక్కడే ఇంజనీర్ల నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తున్నది.
- యూసుఫ్‌గూడ సర్కిల్-19 పరిధి కిందికి వచ్చే రహమత్‌నగర్, యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్ల పరిధిలో 233 గుంతలను గుర్తించారు. ఇందులో సోమవారం నాటికి 147 గుంతలను మాత్రమే పూడ్చారు. మిగతావి అలాగే ఉన్నాయి.
- ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు కూడా ఛిద్రమయ్యాయి. వరదనీటితో ఈ గుంతలు మరింతగా పెద్దవి అవుతున్నాయి.
- గుంతలు చిన్నవిగా ఉన్నప్పుడే తారు, సిమెంట్‌తో పూడ్చి ఉంటే ఖర్చు తక్కువ అవడమే కాకుండా సమస్య కూడా తగ్గుముఖం పట్టి ఉండేది. సమస్య తీవ్రతరం అయిన తర్వాత గోతులు పూడుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
- ప్రధానరోడ్ల నుంచి అంతర్గత రహదారులకు వెళ్లే మలుపుల వద్ద భారీ గుంతలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.
- ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో రోడ్ల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుండగా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.


బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-14 జుడియో షోరూం ముందు గుంతలు


జూబ్లీహిల్స్‌లో కంకర తేలిన రోడ్డు

భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర



రాయదుర్గం: నానక్‌రాంగూడలోని 'కావడ్ సేవా సంఘం' ఆధ్వర్యంలో శివ కావడి యాత్రను ఘనంగా నిర్వహించారు. హరహర మహాదేవ' అంటూ కావడి మోశారు. నానక్‌రాంగూడలోని జై వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజ అనంతరం కావడియాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సంఘం ముఖ్య ప్రతినిధులను సత్కరించారు.ఆలయం నుంచి ఔటర్ రింగురోడ్డు అండర్‌బ్రిడ్జి నుంచి సరీ్వస్‌రోడ్డు మీదుగా మంచిరేవులలోని శివాలయం వరకు యాత్ర కొనసాగింది. అనంతరం శివుడికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కావడి యాత్రలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొనగా సంఘం ఆధ్వర్యంలో ఆయన్ని ఘనంగా సత్కరించారు.

